# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

మంగళవారం, మే 6, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## పహల్‌గామ్ ఘటన.. ప్రధానికి తొలిసారిగా పుతిన్ ఫోన్



న్యూఢిల్లీ మే 5 (వాయిస్ టుడే): హల్‌గామ్ ఉగ్రవాద దాడి ఘటన తర్వాత తొలిసారిగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. పహల్‌గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్–పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. అయితే మోదీకి ఫోన్ చేసిన పుతిన్, ఉగ్రదాడిని ఖండించారు. మృతులకు తన సంతాపాన్ని తెలియజేశారు. ఉగ్రవాదులను అరికట్టడంలో భారత్‌కు తమ దేశం తరఫున పూర్తి మద్ధతు ఉంటుందని పుతిన్.. మోదీకి హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రన్‌ధీర్ జైశ్వాల్ ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా భారత్–రష్యా వార్షిక సదస్సుకు పుతిన్‌ను ప్రధాని మోదీ ఆహ్వానించారు. మోదీ ఆహ్వానం మేరకు భారత్‌లో పర్యటించేందుకు పుతిన్ అంగీకరించారు.



## 1000 ఎకరాల్లో ప్రత్యేకంగా
## ఎలక్ట్రానిక్ సిటీ

హైదరాబాద్, మే 5 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా "ఫ్యూచర్ సిటీ"ని ఏర్పాటు చేస్తోంది. దీని అభివృద్ధి చర్యలలో భాగంగా ఏకంగా 1000 ఎకరాల్లో ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ సిటీని అభివృద్ధి చేయనున్నట్లు తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రాన్ని మార్చాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఫార్మా సిటీతో పాటు స్కిల్ యూనివర్సిటీ సైతం రాష్ట్ర ప్రభుత్వం డెవలప్ చేస్తోంది.తెలంగాణలో రూ. 300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సయుక్తంగా ముందుకొచ్చిన టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్ వర్క్స్(తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ (తెలంగాణ) ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర సచివాలయంలో ఇటీవల సమావేశమయ్యారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఎలక్ట్రానిక్ తరహా పరిశ్రమలు ఏర్పాటులో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోని టైర్ –2, టైర్ –3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని శ్రీధర్ బాబు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో పారిశ్రామిక వేత్తల అవసరాలకు అనుగుణంగా వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చిన సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రోత్సహకాలతో పాటు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సుమారు 10 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఇక్కడ మల్టీ లేయర్ నెట్వర్కింగ్ సొల్యూషన్స్, 5జీ నెట్ వర్క్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.



## ఇప్పుడు కావాల్సింది సమరం కాదు..
# సమయస్ఫూర్తి

**నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి ఏమీ చేయలేను**

### ఆర్టిసి సమ్మె నేపథ్యంలో ఉగ్యోగ సంఘాల తీరుపై
### సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్ మే 5 (వాయిస్ టుడే): రాష్ట్రంలోని ఉగ్యోగ సంఘాల తీరుపై సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టిసి సమ్మె నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. 'ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి.. ఆ సమరం తెలంగాణ ప్రజలపైనా' అని రేవంత్ ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీల కుట్ర అని సిఎం మండిపడ్డారు. ఈ కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారవద్దని అన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే.. ఉన్న వ్యవస్థ కుప్పకూలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే.. సమాజం సహించదు అని పేర్కొన్నారు. 'మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా? మీ సమరం' అని ప్రశ్నించారు. 'ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘతే సమరం అంటే ఎలా? ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలకు లేదా' అని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య ఉంటే చర్చించుకుందామని ఉద్యోగ సంఘాలను విజ్ఞప్తి చేశారు."అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చని, కానీ, అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబ.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి ఏమీ చేయలేను. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించవద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణలను అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం" అని రేవంత్ అన్నారు.

## చర్చలకు పిలవకపోతే
## సమ్మె తథ్యం

**రేపటి నుంచే సిద్ధమవుతాం..**

**ఆర్టీసీ ఐకాస నేతలు**

**బస్‌భవన్ వరకు 'కార్మిక కవాతు'**

నల్లకుంట: డిమాండ్ల సాధన కోసం.. సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ ఐకాస నేతలు ప్రకటించారు. ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి వరకు చర్చలకు ఆహ్వానం రాకపోతే.. 7వ తేదీ ఉదయం నుంచే సమ్మెకు దిగుతామన్నారు. సమ్మె పిలుపులో భాగంగా సోమవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ నుంచి ఆర్టీసీ బస్‌భవన్ వరకు ఐకాస ఆధ్వర్యంలో 'కార్మిక కవాతు' నిర్వహించారు. యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బస్‌భవన్ వద్ద జరిగిన సభలో ఐకాస ఛైర్మన్ ఈదురు వెంకన్న, కోఛైర్మన్లు హనుమంతు ముదిరాజ్, థామస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. పదేళ్ల భారాస సర్కారు పాలనలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా మరిన్నింటిని తెచ్చిపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,

- మిగతా 2వ పేజీలో




## రాజీవ్ రహదారిని నేషనల్ హైవేగా మార్చేందుకు కేంద్రం సిద్ధం

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**ఆ కాంట్రాక్టర్ తో ఉన్న సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించుకోవాలి**

**కోమటిరెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకోవాలి.**

**గడ్కరీ మంచి మనసున్న మనిషి.**

**పార్టీతో బేధం లేకుండా ఎవరు వెళ్లినా పనులు చేస్తారు**

**సిర్పూర్ కాగజ్ నగర్ బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్ మే 5 (వాయిస్ టుడే): హైదరాబాద్–కరీంనగర్ –మంచిర్యాల రాజీవ్ రహదారి నాగుపాములా అధ్వాన్నంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. క్వాలిటీ లేకుండా పనులు చేయడంవల్లే ఈ పరిస్థితి ఉత్పన్న మైందన్నారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఈ మేరకు నితిన్ గడ్కరీ హామీ కూడా ఇచ్చారని తెలిపారు. అయితే ఆ రోడ్డుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ చూపాలని

- మిగతా 2వ పేజీలో

# కేంద్ర ప్రభుత్వం పిఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం

### రోడ్లు బాగున్నందునే అమెరికాను ధనిక దేశంగా భావిస్తున్నాము

### కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ డ్కరీ

హైదరాబాద్ మే 5 (వాయిస్ టుడే): ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ డ్కరీ తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని అన్నారు. కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పర్యటించారు. కొత్త వంతెనల నిర్మాణం, రహదారుల విస్తరణకు శంకుస్థాపన చేశారు. రూ. 3,900 కోట్ల విలువైన పనులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభావేదికపై నుంచి 7 జాతీయ రహదారులను నితిన్ గడ్కరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాకు ఎక్కువసార్లు రావడానికి తాను ఇష్టపడతానని చెప్పారు. కేంద్ర

- మిగతా 2వ పేజీలో





## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ.. రైతుల పట్ల లేదు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్**

2లో

# మిస్ వరల్డ్ పోటీలుకు అంతా సిద్ధం

హైదరాబాద్, మే 5 (వాయిస్ టుడే): హైదరాబాద్ వేదికగా 72 మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ పర్యాటక శాఖ చూసుకొంటోంది. ఈ నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీల గురించి సెలబ్రిటీలు, స్పోర్ట్సు స్టార్లతో ప్రచారం చేయిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ జరూర్ ఆనా' అంటూ తెలంగాణ స్పోర్ట్సు స్టార్ పీవీ సింధూ చేసిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ వీడియోలో భారతదేశం అందం, సంస్కృతి, ఐక్యతతో కూడిన ఈ ప్రపంచ వేడుక కోసం ఉత్సాహాన్ని పంచుకుందాం రండి తెలంగాణకు అంటూ పీవీ సిందూ పిలుపునిచ్చారు.హైదరాబాద్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన 72 మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించబోతోంది. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో 120 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి ఇది ఒక మంచి వేదిక అవుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ మిస్

- మిగతా 2వ పేజీలో





వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
మంగళవారం, 6 మే 2025

# అందాల పోటీల మీదున్న శ్రద్ధ.. అన్నదాతలపై లేదు

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ అలసత్వం: హరీశ్‌రావు

హైదరాబాద్: రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని.. కాంగ్రెస్ ప్రభుత్వానికి అందాల పోటీల మీదున్న శ్రద్ధ అన్నదాతల అవస్థలపై లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేటలో అకాలవర్షానికి మార్కెట్ యార్డులో తడిసిపోయిన ధాన్యాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. కర్షకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ "ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ముఖ్యమంత్రి, మంత్రులు రైతులకు అండగా నిలవాలి. వారు కనీసం ధైర్యం చెప్పే పరిస్థితిలో లేరు. రాష్ట్రంలో ఎక్కువ పంట పండిందని గొప్పలు చెబుతున్నారు తప్ప.. పండించిన వారి తిప్పలు పట్టించుకోవటం లేదు. పది రోజుల నుంచి మార్కెట్ యార్డుల్లో వరి కుప్పలు పేరుకుపోయి అకాల వర్షాలకు తడిసిపోతున్నాయి. రాష్ట్రంలో వరి కుప్పలకు కాపలాకాస్తూ ఎండలకు రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు.. అవన్నీ ప్రభుత్వ హత్యలే. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటిస్తున్నట్టు పదిరోజుల్లోపు ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమకావటం లేదు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.6,200 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.3వేల కోట్లు మాత్రమే చెల్లించారు. గతంలో పత్తి రైతుల్లో 20% మందికి మద్దతు ధర లభించింది.. మిగతా 80% మందివి దళారులు కొని సీసీఐకి ఎక్కువ ధరకు అమ్ముకున్నారు. సీసీఐ, దళారుల మాయాజాలంతో రైతులకు రూ.3వేల కోట్ల నష్టం జరిగింది. దీనిపై సీబీఐ విచారణ చేయించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

**తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ ఆపాలి**

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ తనపై దుష్ప్రచారం చేస్తోందంటూ సోమవారం ఆయన 'ఎక్స్'లో స్పందించారు. "అబద్ధాలను పదేపదే వల్లెవేయడం, భారాస నేతలపై బురదజల్లడం ఆపకపోతే.. వాస్తవాలను బయటపెడతాం. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా ముందుకెళ్తాం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పిఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం పిఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నేఅభివృద్ధి చెందిన దేశంగా ప్రజలు భావిస్తారని తెలియజేశారు. అమెరికా ధనికదేశం కాబట్టి రోడ్లు బాగున్నాయనేది సరికాదని, రోడ్లు బాగున్నందునే అమెరికాను ధనిక దేశంగా భావిస్తున్నామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపిలు నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి హెడ్మా బొజ్జు, తదితరులు పాల్గొన్నారు. ఈ సభా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కశ్మీర్ కు రైల్వే లైన్లు తెచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీదే నని ప్రశంసించారు. తెలంగాణలోని 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేశారని అన్నారు. తెలంగాణకు కేంద్రం ఎన్నో ప్రాజెక్టులు కేటాయించిందని చెప్పారు. హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, సమయం తగ్గిందని తెలిపారు. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు.. కేంద్రం రూ.1.25 లక్షల కోట్లు కేటాయించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు..అభివృద్ధి విషయంలో కాదని అన్నారు. ఈ సభా సమావేశంలో బండి మాట్లాడారు. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధని మోడీ నమ్ముతారని చెప్పారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని, తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు..కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు కేటాయించిందని బండి సంజయ్ తెలియజేశారు.




# చర్చలకు పిలవకపోతే సమ్మె తథ్యం

(మొదటి పేజీ తరువాయి)

వేతన సవరణలు, యూనియన్ల పునరుద్ధరణ, కొత్తబస్సుల కొనుగోలు.. తదితర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోజుకు 16 గంటలపాటు పనులు చేయిస్తుండటంతో సిబ్బంది అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. విద్యుత్తుబస్సులను ఆర్టీసీ యాజమాన్యమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొన్నినెలలుగా సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు చేపడుతూనే జనవరి 27న సమ్మె నోటీసు ఇచ్చామని పేర్కొన్నారు. ఇప్పటివరకు చర్చలకు పిలవకుండా ప్రభుత్వం జాప్యం చేయడం తగదన్నారు. సమ్మెకు దిగాలనే ఉద్దేశం తమకు లేదన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిస్తే సిద్ధంగా ఉన్నామని.. లేనిపక్షంలో ఐకాసలోని ఈయూ, టీజేఎంయూ, టీఎంయూ, ఎన్ఎంయూ, బీకేయూ, బీడబ్ల్యూయూ, కేపీ యూనియన్లకు చెందిన 40,600 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారని నేతలు పేర్కొన్నారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ

జగిత్యాల: ఇటీవల ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని సోమవారం ఉదయం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల సీఎంను కలిశారు. సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ కమిటీ అధ్యయనం చేసి నివేదిక తయారు చేస్తుందని డా. వినోద్ అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిల్ ఈరవత్రి ఈ సందర్భంగా అన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలుకు అంతా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)



వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. నగరాని చేరుకుంటున్న ముద్దుగుమ్మలకు తెలంగాణ పర్యాటకశాఖ పూర్తి సాంప్రదాయ పద్ధతితో ఆహ్వానం పలుకుతోంది.

**నగరానికి చేరుకుంటున్న అందగత్తెలు**

దరాబాద్ వేదికగా 72 మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మ మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతోంది. ఈ పోటీల్లో 120 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ పర్యాటక శాఖ చకచక చేస్తోంది. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. ఇప్పటికే పలు దేశాలకు చెందిన బామలు హైదరాబాద్‌లో వాలిపోయారు. అయితే సోమవారం మరో మూడు దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్ రానున్నారు. ఇవాళ పోర్చుగల్, ఘనా, ఐర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు శంషాబాద్ రానున్నారు. వీరికి పూర్తి సంప్రదాయ లాంఛనాలతో స్వాగతం పలికేందుకు పర్యాటక శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లపై మిస్ వరల్డ్ చైర్ పర్సన్ జూలియా మోర్లీ సన్నాహక, ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

ఈ పోటీల కోసం పోర్చుగల్‌కు చెందిన మారియా అమెలియా ఆంటోనియో, ఘనా నుంచి జుట్టా అమా పోకుహ్ అడ్డో, ఐర్లాండ్ కు చెందిన జాస్మిన్‌లు సోమవారం హైదరాబాద్ చేరుకోనున్నారు. అయితే మిస్ సౌత్ ఆఫ్రికా జోయలైజ్ జన్సెన్ వాన్ రెన్స్ బర్గ్ , మిస్ బ్రెజిల్ జెస్సికా స్కేన్డియుజ్జ్ పెడ్రోసో, మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా డయన్నా క్యాథరీన్ మొర్రిసన్‌లు ఇప్పటికే హైదరాబాద్‌కి చేరుకున్నారు.



# రాజీవ్ రహదారిని నేషనల్ హైవేగా మార్చేందుకు కేంద్రం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. కొమరం భీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ లో రూ.6100 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పలు రహదారులకు కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీలు వంశీ, నగేశ్ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగించేందుకు వేదిక వద్దకు రాగానే సభకు హాజరైన వేలాది మంది ప్రజలు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో మరిన్ని రోడ్ల నిర్మాణాలను ప్రారంభించేందు కోసం ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది. దాదాపు 6 వేల 100 కోట్ల రూపాయలతో 167 కి.మీ. మేర మొత్తం 26 ప్రాజెక్టుల పనులకు సంబంధించిన కార్యక్రమాలను జాతికి అంకితం చేయడంతోపాటు శంకుస్థాపన చేస్తుండటం సంతోషంగా ఉంది.

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఒకప్పుడు వెనుకబడిన జిల్లా. రోడ్లు, రహదారుల వ్యవస్థ ఘోరంగా ఉండేది. కరీంనగర్ నుండి ఇక్కడికి గంటన్నరలోపే వచ్చాను. తెలంగాణలో ఎక్కడికైనా సరే పొద్దున్నే పోయి పని చూసుకుని మళ్లీ సాయంత్రానికి ఇంటికి రాగలుగుతున్నాం. దీనికి కారణమేంటి? ఒక్కసారి పదేళ్ల క్రితానికి, ఇప్పటికీ ఉన్న తేడాను గుర్తు చేసుకోండి. ఆదిలాబాద్ వెనుకబడిన ప్రాంతం కాదు. గత పాలకులు వెనుకబడేసిన జిల్లా. మోదీ ప్రభుత్వం వచ్చాక శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

గత 10 ఏళ్లలో మన తెలంగాణ రాష్ట్రానికే జాతీయ రహదారుల నేషనల్ హైవేస్, అభివృద్ధి కోసం 1 లక్షా 25 వేల 485 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. తెలంగాణపట్ల మన మోదీ, మన గడ్కరీ ఎంత ప్రేమ ఉందో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి, మోదీ ప్రధాని కాకముందు అంటే 1947 నుండి 2014 వరకు గత 67 ఏళ్లలో, 2500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారులు మాత్రమే ఉండేవి. కానీ మోదీ హయాంలో గడ్కరీ పుణ్యమా అని పదేళ్లలో 5200 కిలోమీటర్లకు పెరిగాయి. అంటే రెట్టింపు స్థాయిలో నేషనల్ హైవేస్ విస్తరించాయి. అనేక జాతీయ రహదారి ప్రాజెక్టులు, కీలక ఎకనామిక్ కారిడార్లు, పర్యాటక ప్రోత్సాహక ప్రాజెక్టుల అభివృద్ధి శరవేగంగా సాగుతోంది. దేశ అభివృద్ధిలో తెలంగాణ ప్రత్యేకించి హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తోందంటే మౌలిక సదుపాయల కల్పనవల్లే సాధ్యమైంది.

గడ్కరీ వద్దకు ఏ ప్రతిపాదన తీసుకెళ్లినా కాదు, లేదు అనకుండా నరాజ్ చేయకుండా పనులు చేసి పంపిస్తారు. బీజేపీకే కాదు ఏ మంత్రి, ఎంపీ వెళ్లినా పనులు చేస్తారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. కోమటిరెడ్డి భోళా మనిషి. మనసులో ఉన్నది చెబుతారు. పనులు చేయించుకుని వస్తారు. ఇక్కడున్న మంత్రులకు, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. రాష్ట్ర అభివృద్ధికి మేం పూర్తి సిద్ధం. సహకరిస్తాం. అనేక సందర్భాల్లో మోదీ ఇదే మాట చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అన్ని రాష్ట్రాల అభివృద్ధే లక్ష్యమని చెప్పారు.

# 18 ఏళ్లలోపు బాలికలకు అదనపు పోషకాహారం

## మూడు జిల్లాల్లో అమలు: శిశు సంక్షేమశాఖ

హైదరాబాద్: రాష్ట్రంలో 14 నుంచి 18 ఏళ్లలోపు ఉన్న బాలికల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు అదనపు పౌష్టికాహారాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పైలట్ ప్రాజెక్టు ప్రాతిపదికన మూడు జిల్లాల్లో ఈ పథకాన్ని శిశు సంక్షేమశాఖ అమలు చేయనుంది. కుమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు అధికంగా ఉండే చిరుధాన్యాల చిక్కీలు అందించనుంది. మిషన్ సక్షమ్ అంగన్‌వాడీ, పోషణ్ పథకంలో భాగంగా మూడు జిల్లాల్లో దాదాపు 50,902 మందికి పౌష్టికాహారాన్ని ఇవ్వనుంది. దీనికి ప్రాథమికంగా రూ.1.12 కోట్లు ఖర్చుచేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ పైలట్ జిల్లాల్లో విజయవంతమైన తరువాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని భావిస్తోంది. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు ఇంటింటా సర్వే చేయాలని ఆ శాఖ సూచించింది. పోషకాహార లోపం కలిగిన బాలింతలు, గర్భిణులు, చిన్నారులను గుర్తించడంతో పాటు పాఠశాల విద్యకు దూరంగా ఉన్న 14 ఏళ్లలోపు బాలికలను గుర్తిస్తారు. వీరికి అదనపు పోషకాహారం అందించడంతో పాటు తిరిగి పాఠశాలల్లో చేరేలా ప్రోత్సాహాన్ని అందిస్తారు.

# తెలంగాణ ఎఫ్‌డీసీకి ఎఫ్ఎస్‌సీ ధ్రువీకరణ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(ఎఫ్‌డీసీ) ప్రఖ్యాత 'ఫారెస్ట్ స్టీవార్డ్‌షిప్ కౌన్సిల్(ఎఫ్ఎస్‌సీ)' ధ్రువీకరణపత్రాన్ని పొందినట్లు సంస్థ ఎండీ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ధ్రువీకరణతో బాధ్యతాయుత అటవీ నిర్వహణసంస్థగా తెలంగాణ ఎఫ్‌డీసీకి అంతర్జాతీయస్థాయిలో గౌరవం లభించినట్లు తెలిపారు. 'దేశంలో తొలిసారి ఈ ధ్రువీకరణ పొందిన రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థగా తెలంగాణ ఎఫ్‌డీసీ నిలిచింది. 1939లో ఏర్పాటైన ఎఫ్ఎస్‌సీ ప్రపంచవ్యాప్తంగా అడవుల బాధ్యతాయుత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఈ ధ్రువీకరణ ఉన్న సంస్థ నుంచి వచ్చే కలప, కలప ఆధారిత వస్తువులకు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉంటుంది. సాధారణ గృహోపకరణ వస్తువులకు ఐఎస్ఐ మాదిరిగా.. అటవీ ఉత్పత్తులకు ఎఫ్ఎస్‌సీ ధ్రువీకరణ ఓ అంతర్జాతీయ గుర్తింపు. ఈ ధ్రువీకరణ కింద.. కాగజ్‌నగర్, ములుగు, మెదక్, రంగారెడ్డి, కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి డివిజన్లలో ఎఫ్‌డీసీ పెంచిన 31,951.39 హెక్టార్లలోని వనాలున్నాయి. వీటినుంచి వచ్చే కలప, ఫలసాయానికి ఈ గుర్తింపు వర్తిస్తుంది. దీనివల్ల తెలంగాణ ఎఫ్‌డీసీ ఉత్పత్తులకు ఆదాయం మరింత పెరుగుతుంది.

# రైతులే నిజమైన శాస్త్రవేత్తలు: మంత్రి తుమ్మల



ధారూర్, హైదరాబాద్: రైతులే నిజమైన శాస్త్రవేత్తలని, వారి అనుభవాలతోపాటు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. పంట నష్టపోయిన రైతులకు పంట బీమా వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తే నష్టాలుండవన్నారు. రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ.. భూభారతి చట్టం ద్వారా లక్షలమంది రైతులకు భూహక్కులు కల్పిస్తామన్నారు. కలెక్టర్ ప్రతీక్ జైన్, వ్యవసాయశాఖ కమిషనర్ గోపి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి జానయ్య తదితరులు ఉన్నారు.

**మామిడి పక్వానికి కార్బైడ్ వాడితే కఠిన చర్యలు'**

మామిడికాయలు పండేందుకు హానికర రసాయనం కార్బైడ్ వాడితే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేపట్టాలని సూచించారు. సోమవారం మామిడి మార్కెట్లపై మార్కెటింగ్ డైరెక్టర్ సురేంద్రమోహన్ ఇతర అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. "ఈ సీజన్‌లో కార్బైడ్‌ను భారీగా వాడుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. ఎవరైనా కార్బైడ్‌ను వినియోగిస్తున్నారని తేలితే వారి లైసెన్సులు రద్దు చేస్తాం" అని మంత్రి చెప్పారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం నుంచి మార్కెటింగ్ అధికారులు, జీహెచ్ఎంసీ ఆహార భద్రత విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్‌రావు తదితరులు హైదరాబాద్‌లోని జాంబాగ్, బాట సింగారం పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేపట్టారు. పలుచోట్ల పండ్లను నాణ్యత పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపారు.

**గడ్కరీతో తుమ్మల భేటీ**

రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సోమవారం సాయంత్రం బేగంపేట విమానాశ్రయంలో మంత్రి తుమ్మల భేటీ అయ్యారు. జగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం వయా వైరా నూతన జాతీయ రహదారి ఏర్పాటు చేయాలని, ధంసలాపురం నుంచి ఖమ్మం కలెక్టరేట్ వరకు ఇరు వైపులా సర్వీస్ రోడ్లను నిర్మించాలని ఆయన్ను కోరారు.

# నేటి అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికుల సమ్మె

## ఆర్టీసీ కళాభవన్ నుండి బస్ భవన్ వరకు కార్మికుల కవాతు...




సికింద్రాబాద్, మేస్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): కొన్ని సంవత్సరాల నుండి ఆర్టీసీలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని ఒత్తిడి పెరిగి కార్మికులు చనిపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం రోజు ఆర్టీసీ కళాభవన్ నుండి బస్ భవన్ వరకు టిజిఎస్ ఆర్టిసి జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో చైర్మన్ కే హనుమంత్ ముదిరాజ్, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలకు పరిష్కారానికై సమ్మె నోటీసులు ఇచ్చినా యాజమాన్యం, ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదని, చర్చలకు పిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క సమస్య పరిష్కరించ పోగా ఉన్న సమస్యలను పెంచి ఆర్టీసీ ఉద్యోగులను సర్వనాశనం చేసిందన్నారు. జనరల్ ఎలక్షన్ సందర్భంగా మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, వేతన సవరణ చేస్తామని, యూనియన్లలో పునరుద్ధ రిస్తామని, ఆర్టీసీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటుతున్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం విలీనం చేయలేదని, వారి సమస్యలు ఇంతవరకు పరిష్కరించలేదన్నారు. ఆర్టీసీలో ప్రస్తుతం యూనియన్ లేకపోవడంతో ఎం టి డబ్ల్యూ యాక్ట్ అమలు చేయకుండా రోజుకు 16 గంటల వరకు చట్ట వ్యతిరేకంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికులపై అధిక పని భారం మోపుతున్నారన్నారు. వేతన సవరణలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలోని అన్ని విభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. బ్రెడ్ విన్నర్ స్కీం లో ఉద్యోగం పొందిన వారికి మూడు సంవత్సరాల కాంట్రాక్టు పీరియడ్ తీసివేసి రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని డిమాండ్ చేశారు. మహిళా సిబ్బందికి వారికి అవసరమైన సదుపాయాలు సమకూర్చాలన్నారు. రిక్రూట్మెంట్ లేకపోవడంతో రావాల్సిన సమయానికి ప్రమోషన్ రావడం లేదని అందువల్ల కొంతమంది రిటైర్ అయ్యేవరకు కూడా అదే పోస్టులో కొనసాగుతున్నారన్నారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యమే కొనుగోలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు ఆర్టిసికే కేటాయిస్తే ఆర్టీసీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు మహాలక్ష్మి స్కీం ప్రవేశ పెట్టడంతో ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. కానీ పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించడం లేదని వారి శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని కోరారు. పిఎఫ్, సిసిఎస్, ఎస్ బి టి, ఎస్సార్, బిఎస్ ట్రస్టుల నుండి యాజమాన్యం వాడుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలన్నారు. కొన్ని సంవత్సరాల నుంచి నైట్ అవుట్ అలవెన్స్ కానీ బేటాలు కానీ ఇతరులను కూడా ఇంతవరకు పెంచలేదన్నారు రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నీ చెల్లించాలని కోరారు గతంలో రిటైర్ అయిన రోజే ఉద్యోగికి రావాల్సిన సెటిల్మెంట్ అదే రోజు ఇచ్చేవారని ఆ విధానాన్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇన్ని సమస్యలతో నలిగిపోతున్న ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె నోటీసులు ఇచ్చినా ఇంతవరకు యాజమాన్యం గాని ప్రభుత్వం గాని చర్చలకు పిలవలేదన్నారు. ప్రభుత్వం, మంత్రులు థామస్ రెడ్డితో సంప్రదిస్తున్నారని అతనికి మాకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. పద్ధతి ప్రకారం చర్చలకు తమను పిలిస్తేనే చర్చలకు సిద్ధమని తెలిపారు. నోటీసుల ప్రకారమే తాము నేటి అర్ధరాత్రి నుంచి సమ్మెకు సిద్ధమయ్యామన్నారు. ఈ మేరకు మే 7వ తేదీ నుంచి జరగబోవు సమ్మెలో ప్రతి ఆర్టీసీ ఉద్యోగి పాల్గొనాలని టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ పిలుపునిచ్చింది.



## పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు10వేల నగదు పురస్కారం

### మంచి ఫలితాలు సాధించిన చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను సత్కరించిన గోనె శ్రీకాంత్

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల 2024-25 ఎస్ఎస్సి ఫలితాలలో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బిజెపి చిల్కానగర్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శైలజ శ్రీకాంత్ మంచి మార్కులు సాధించిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.10,000/- నగదు బహుమతి అందజేసి విద్యార్థులను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా గోనె శైలజ శ్రీకాంత్ మాట్లాడుతూ ఉప్పల్ మండలంలోనే ఉత్తీర్ణత శాతంలో రెండో స్థానంలో ఉండటం గొప్ప విషయమని అలాగే మండలంలో అక్షయ వ్యక్తిగతంగా 540 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచిందని టీచర్ల కొరత లేకుంటే విధ్యార్థులు ఇంక మంచి ఫలితాలు సాధించేవారని గోనె శైలజ శ్రీకాంత్ అన్నారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషిని కొనియాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డిని ఉపాధ్యాయురాలు నసీమా ని శాలువతో సత్కరించారు. విధ్యార్థులు మంచి మార్కులు సాధించడంలో తల్లితండ్రుల పాత్ర ఉందని గోనె శైలజ శ్రీకాంత్ తెలియచేశారు. ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి మాట్లాడుతూ సైన్స్,ఇంగ్లీషు సబ్జెక్టులకు ఈసంవత్సరం భోధనకు మొదటి ఆరు నెలలు టీచర్లు లేరని విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు గోనె శ్రీకాంత్ మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి జిల్లా కలెక్టర్, డి ఈ ఓ దృష్టికి తీసుకెళ్లి ఇద్దరు టీచర్లును ఏర్పాటు చేయించారు. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిదని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గోనె శ్రీకాంత్ కృషి వల్ల విద్యార్థులు మంచి మార్కులు సాధించారని అంజిరెడ్డి అన్నారు.ఈసందర్భంగా గోనె శ్రీకాంత్ కి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, కావాలి నర్సింహ్మా,పోలోజు శ్రీనివాస్ చారి,పెరుమాళ్ శివ కుమార్, నక్కబొయిన కేశవులు,గుర్రాల భీమ్మయ్య పాల్గొన్నారు.



## సంవిధాన్ బచావో ర్యాలీ: జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ నినాదాలతో మార్మోగిన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ మే 5(వాయిస్ టుడే): సంవిధాన్ బచావో ర్యాలీ మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిఏ అధ్యక్షతన, మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో ఏఐసిసి సెక్రెటరీ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జ్ విష్ణునాథ్ ముఖ్య అతిధిగా నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం మరియు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆల్వాల్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి వి.బి.ఆర్ వరకు నిర్వహించిన సంవిధాన్ బచావో ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్లు బంద్రు శోభారాణి ,ఉజ్మాశాకిర్ ,పారిజాత నరసింహ రెడ్డి ,దుర్గం భాస్కర్ ,మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి ,కూన శ్రీశైలం గౌడ్ ,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ,కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేశ్ మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,మున్సిపల్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు,కార్యకథలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంవిధాన్ బచావో బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మే 5(వాయిస్ టుడే) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా : మల్కాజ్గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆల్వాల్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి వి.బి.ఆర్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,నియోజకవర్గం ఇంచార్జ్ లు,టీపీసీసీ కార్యదర్శులు, అబ్జర్వర్స్, కోర్డినేటర్స్, డివిజన్,బ్లాక్ అధ్యక్షులు, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు..సంవిధాన్ ర్యాలీలో భాగంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి ముందుకు సాగారు..అనంతరం వి.బి.ఆర్ ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎఐసిసి సెక్రటరీ విశ్వనాథ్ హాజరయ్యారు..ఈ సందర్బంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా సంవిధాన్ బచావో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గం సమావేశంలో మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, సమావేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు..దేశంలో కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ ఆశయ సాధన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నుండే మొదలైంది అన్నారు..మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి,శోభరాణి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపతి రెడ్డి, పున్నరెడ్డి కోర్డినేటర్ ఉస్మా షాకీర్, అబ్జర్వర్స్ దుర్గం భాస్కర్, పారిజాత నర్సింహా రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్, జిల్లా మహిళ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సి సెల్, ఎస్టి సెల్ డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు, మున్సిపల్,పట్టణ అధ్యక్షులు, మాజీ కార్పొటర్స్, మాజీ సర్పంచ్ లు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యుఐ నాయకులు, జిల్లా స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలం పరిధిలోని శేరిగూడ భద్రయపల్లి లో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహెూత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.బీర్ల అయిలయ్య తో పాటు మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం కురుమ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకకు విచ్చేసిన బీర్ల అయిలయ్య ని కార్యనిర్వహకులు డప్పు డోళ్ల తో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. సీనియర్ జర్నలిస్ట్ ప్రశాంత్ పుట్టినరోజు సందర్భంగా రాజీవ్ నగర్ లో ఉన్న బిగ్ బైట్ బేకరీ లోని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి వారిని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మీడియా సభ్యులు... హైదరాబాద్.. దారుస్సలామ్ ఎంఐఎం కార్యాలయంలో హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన జనాబ్ మిరజా బేగ్ ను శుభాకాంక్షలు తెలిపిన ఎంఐఎం పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎమ్మెల్యే జనాబ్ జులఫెకార్ అలీ.. మరియు ఎంఐఎం నాయకులు అన్వర్ సాదత్.. జూబ్లీహిల్స్ ఇంచార్జ్.. ఎర్రగడ్డ మహమ్మద్ అజార్.. షేక్ జఫర్ ఎంఐఎం శ్రీనగర్ కాలనీ ప్రెసిడెంట్.. వై నగేష్.. షేక్ కలీమ్ షేక్ షరీఫ్.. నవీన్ ఫిరోజ్ నదీమ్.. రఫిక్ అన్వర్ ఇతరులు పాల్గొన్నారు..





## 42 లక్షల రూపాయలతో మంచినీటి పైప్ లైన్ పనులు ప్రారంభం

జూబ్లీహిల్స్ 5 మే (వాయిస్ టుడే): వెంగల్ రావు నగర్ డివిజన్ జవహర్ నగర్ లో 42 లక్షల విలువైన తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. వెంగల్ రావు నగర్ డివిజన్, లోని జూబ్లీహిల్స్ ఇంచార్జ్ అజర్ ఉద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారని తెలిపిన కాంగ్రెస్ నాయకులు , ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రంలో వెంగళరావు నగర్ మైనార్టీ ప్రెసిడెంట్ మక్బూల్.. కాంగ్రెస్ సీనియర్ లీడర్స్.. సయ్యద్ మహమ్మద్ హుస్సేన్. బోడా రామచందర్.రవి. శ్రీనివాస్ గౌడ్. విజయమ్మ...చోటూ. వెంగళరావు నగర్ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ అక్బర్.. యూత్ వైస్ ప్రెసిడెంట్ అజహర్.. ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగ్గారెడ్డితో సమావేశమైన ఆది శ్రీనివాస్, వినోద్ రెడ్డి

పటాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న రాజకీయ అంశాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఇద్దరు సభ్యుల కమిటీ ని నియమించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, విప్ ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి లు ఈ రోజు హైదరాబాద్ లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పటాన్ చెరు రాజకీయ అంశాలపై జగ్గారెడ్డి తో చర్చించారు.




## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి

### కేంద్ర మంత్రి నితిన్ గట్కారీని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ఎలివేటెడ్ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలనీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కా రీ ని అంబర్ పేట లో ప్లైఓవర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం జరిగిందని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. వెంటనే ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పనులు సత్వరం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయండి

### కె. ఏసు రత్నం ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



కుత్బుల్లాపూర్ మే 5(వాయిస్ టుడే): మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలనీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు సమ్మె నోటిస్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం వచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్డియే ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నది. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకొన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా గత ఇదేళ్లగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలు 5సం,, ఆలస్యమైన, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నారు అని గుర్తు చేశారు. కనుక కార్మిక, కర్షక, రైతు, ప్రజా వెతిరేకంగా విధానాలను తిప్పికొట్టాలని మే 20వ తేదీన జరగబోయే సమ్మెను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.



## బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

అమీన్పూర్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్, లాలాబావి, పెద్ద చెరువు మీదుగా బంధం కొమ్ము వరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 23 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. బంధం కొమ్ము పరిధిలో విద్యుత్ స్థంబాల తరలింపు, నూతన లైన్ల ఏర్పాటు కోసం గతంలో 4 కోట్ల 70 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వాణి నగర్ నుండి పెద్ద చెరువు వరకు రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అతి త్వరలో మిగిలిన పనులను సైతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎమ్మార్వో వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర్ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



## సాకి చెరువు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో 60 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న చెట్ల పొదల తొలగింపు పనులను సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 కోట్ల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ ఎఫ్ ఆర్ ఓ ప్రణీత్ కౌర్, డిఆర్ఓ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎల్.మాధురికి కెమిస్ట్రీలో పీహెచ్డీ



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని పి.ఎల్.మాధురి డాక్టరేట్ కు అర్హత సాధించారు. గోధుమ గడ్డి ఆకులను సహజ క్షయకరణ, క్యాపింగ్ ఏజెంట్ గా ఉపయోగించి మెటల్ ఆక్సైడ్ నానోకంపోజిట్లను సంశ్లేషణ ద్వారా నీటి కాలుష్య నివారణకు పర్యావరణ అనుకూల విధానాన్ని అన్వేషించడంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఫణి రాజా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మాధురి చేసిన అత్యుత్తమ పరిశోధన స్థిరమైన శాస్త్రం, పర్యావరణ కాలుష్య నివారణకు గణనీయమైన సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ పర్యావరణ అనుకూల పద్ధతి ఫోటోకాటలిటిక్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో జింక్ ఆక్సైడ్-కార్బన్, కాపర్ ఆక్సైడ్, మాగ్నెటైట్-కార్బన్, నికెల్ ఆక్సైడ్ వంటి నానోకంపోజిట్లను ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. నీటి శుద్ధి కోసం తక్కువ వ్యయంతో కూడిన, సమర్థవంతమైన నానోమెటీరియల్స్ అభివృద్ధి చేయడానికి సేంద్రీయ వ్యవసాయ వ్యర్థాలను ఎలా సమర్థంగా ఉపయోగించవచ్చో ఈ అధ్యయనం వెల్లడిస్తుందన్నారు. డాక్టర్ మాధురి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరివర్తనాత్మక విద్యా ప్రయత్నాల ద్వారా పరిశోధన నైపుణ్యం, ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో గీతం ముందుకు సాగుతోందని తెలియజేశారు.

## తిరిగి బిఆర్ఎస్ లోకి చేరిన నాయకుడు సురేందర్

సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల అడిక్ మెట్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ సమక్షంలో బిజెపిలో చేరిన సంగతి విదితమే. వారం రోజుల వ్యవధిలోనే ఆయన తిరిగి బీఆర్ఎస్ లో చేరారు. సోమవారం ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహ ల సమక్షంలో సురేందర్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనివార్య కారణాలవల్ల, కొంతమంది ఒత్తిడి వల్ల బిజెపిలో చేరానని సురేందర్ తెలిపారన్నారు. బీ ఆర్ఎస్ పుట్టిన ఇల్లు వంటిదని, భవిష్యత్తులో ఏ పార్టీలో చేరనని, బీఆర్ఎస్ లోనే ఉంటానని సురేందర్ తెలిపారు.



# అందాల పోటీలను తక్షణమే రద్దు చేయాలి...

### పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య...




సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అందాల పోటీలను తక్షణమే రద్దు చేయాలని పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య డిమాండ్ చేశారు. ఏ ప్రయోజనం కోసం ఈ పోటీలను నిర్వహిస్తున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీవోడబ్ల్యూ సంధ్య, మహిళా సంఘం నాయకురాలు సత్య మాట్లాడుతూ కార్పొరేట్ విస్తరణలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తుందని తీవ్రంగా విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్ రేసును నిర్వహిస్తే వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అందాల పోటీలను ఏ విధంగా నిర్వహిస్తాడని ప్రశ్నించారు. మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే మిస్ వరల్డ్ పోటీలను వెంటనే రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): బౌద్ధ నగర్ డివిజన్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ కంది శైలజ సోమవారం పరిశీలించారు. గొల్ల పుల్లయ్య బావి నల్ల పోచమ్మ ఆలయం వద్ద నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు పనులను డీఈ తిరుపతితో కలిసి పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలువకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అన్నారు.

## విద్యార్థుల వివరాలు పంపించాలని కళాశాలలకు ఆదేశం

సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో అన్ని డిప్లొమా, యూజీ, పీజీ, పీహెచ్డీ విద్యార్థుల వివరాలు పంపించాలని ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ అన్ని కళాశాలల యాజమాన్యాలను ఆదేశించారు. ఈ మేరకు ఆయా యాజమాన్యాలకు లేఖలను పంపించారు. నిర్దేశిత ఫార్మాట్లో ఆధార్ సంఖ్య, పేరు, పుట్టిన తేదీ, లింగము, మొబైల్ నెంబర్, రోల్ నెంబర్ తదితర వివరాలతో 2021-22 విద్యా సంవత్సరం నుండి ప్రస్తుత విద్యా సంవత్సరం వరకు విద్యార్థులందరి వివరాలు ఈ నెల 9వ తేదీలోగా సమర్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని చెప్పారు. విదేశీ విద్యార్థుల వివరాలు అవసరం లేదని పేర్కొన్నారు.

## వారసిగూడ సీఐగా మధుసూదన్ రెడ్డి




సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): వారసిగూడ పోలీస్ స్టేషన్ సీఐ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) గా అరకల మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2009 బ్యాచ్ కు చెందిన అధికారి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తన ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.



## గవర్నర్‌ను కలిసిన బీసీ నేతలు

### బీసీ బిల్లు పై కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘ నాయకులు, కుందారం గణేష్ చారి...

సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తిరుమల పత్రాన్ని గవర్నర్ ఆమోదం ముద్ర వేసి ప్రధానమంత్రి రాష్ట్రపతికి పంపించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రోజు గవర్నర్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పలు బీసీ సంఘం నాయకులు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ జూడో యాత్ర సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకొస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని ఇచ్చిన హామీ ప్రకారం. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి కులగన జరిపించి 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేస్తానని కులగన జరిపించి, అసెంబ్లీలో అమలు చేసి, ఆ తీర్మాన పత్రాన్ని గవర్నర్ ఆమోదం తెలిపిన తర్వాత ప్రధానమంత్రి, రాష్ట్రపతి ల ఆమోదాని కై ఢిల్లీకి పంపడం ఒక మంచి పరిణామం అని ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు గవర్నర్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో రెండు కోట్ల మంది దేశంలో 70 కోట్ల మంది బీసిల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇది యావత్ భారతదేశానికి రోల్ మాడల్ అవుతుందని గవర్నర్ తెలియజేశారన్నారు. గవర్నర్ ను కలిసిన వారిలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశా చారి, కన్వీనర్ బాలే గౌని బాలరాజ్ గౌడ్, జాతీయ యువత అధ్యక్షులు శ్యాంకుర్మ, జాతీయ విద్యార్థి అధ్యక్షులు తాటికొండ విక్రం గౌడ్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు మని మంజరి ఉన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని అరెస్టు చేయాలి

### జాతీయ ఎస్టీ కమిషన్‌ను కలిసిన గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్...



సికింద్రాబాద్, మే 0 5 (వాయిస్ టుడే ప్రతినిధి): హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని తక్షణమే అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తో కలిసి గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డా.వెంకటేష్ చౌహన్ ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమీషన్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను వివరిస్తూ చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కమిషన్ను కోరారు.అనంతరం గిరిజన శక్తి అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ సుజాత నాయక్ కి న్యాయం జరిగేంత వరకు గిరిజన సంఘాల పోరాటం ఆగదన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని అనర్హుడిగా ప్రకటించి,తక్షణమే విచారించి అట్రాసిటీ కేసు లో అరెస్టు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కు ఒక న్యాయం సామాన్యులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. వెంటనే బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డకు న్యాయం జరగకపోతే రాబోయే రోజుల్లో చలో ఎల్బీనగర్ కు పిలుపు నిచ్చి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

## రూ.10.05కోట్ల విలువైన గంజాయిని కాల్చివేసిన రైల్వేపోలీసులు...

సికింద్రాబాద్, మే 5 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ రైల్వేపోలీసులు వివిధ కేసుల్లో స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయిని ధ్వంసం చేశారు. ఈ మేరకు రైల్వే ఎస్పీ చందనా దీప్తి సోమవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాలకు గంజాయి సరఫరా చేస్తున్న వారిపై 74 కేసులు నమోదు చేశామని, వారి నుంచి 2,010.135 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇందులో సికిద్రాబాద్ అర్బన్ లో 49 కేసులు నమోదు చేసి వారి నుంచి సుమారు రూ.7,09,61,450ల విలువ కలిగిన 1,419.229 కిలోల గంజాయి, సికింద్రాబాద్ రూరల్ పరిధిలో నమోదు చేసిన 5 కేసుల నుంచి స్వాధీనం చేసుకున్న రూ.50,42,100ల విలువ కలిగిన 100.842 కిలోల గంజాయి, కాజీపేట్ డివిజన్లో నమోదు చేసిన 20 కేసుల నుంచి స్వాధీనం చేసుకున్న రూ.2,45,03,200ల విలువైన490.064 కిలోల గంజాయి ఉందన్నారు. ఇలా స్వాధీనం చేసుకున్న గంజాయిని యాదాద్రి భువన గిరి జిల్లా తొక్కాపూర్ గ్రామంలని రోమో ఇండస్ట్రీలో బాయిలర్లలో వేసి కాల్చివేసినట్లు వెల్లడించారు. కాల్చివేసిన గంజాయి విలువ సుమారు రూ.10,05,06,750 లు ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే అర్బన్ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్, కాజీపేట డిఎస్పీ టి. కృపాకర్,సికింద్రాబాద్ రూరల్ డీఎస్పీ శ్రీనివాస్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన, వినోద, విలువలతో కూడిన సరదా సరదా సమ్మర్ క్యాంప్



సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): విజ్ఞాన, వినోద, విలువల తో కూడిన సరదా సరదా సమ్మర్ క్యాంప్ సోమవారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా తెలంగాణ బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవిలో పిల్లల కోసం నిర్వహించే ఒక సరదా, వినోద భరితమైన శిబిరం సమ్మర్ క్యాంపు అని, ఈ శిబిరాలలో పిల్లలు వివిధ రకాల ఆటలు, పాటలు మరియు ఇతర కార్యకలాపాలలో పాల్గొంటారని ఇవి వారిని సృజనాత్మకంగా, శారీరకంగా, మానసికంగా చురుకుగా ఉంచుతాయన్నారు. వివిధ నైపుణ్యాలను నేర్చుకోవడమె సమ్మర్ క్యాంప్ యొక్క ఉదేశం అన్నారు. సమ్మర్ క్యాంప్‌లో పాఠశాల కు సమ్మర్ క్యాంప్ కు స్పష్టమైన తేడా ఉంటుందన్నారు. నృత్యం, పాడటం, డ్రాయింగ్, క్రాఫ్ట్ ఇతర కళలు సమ్మర్ క్యాంప్ పిల్లలకు వారి సృజనాత్మకతను, ఊహించే శక్తిని పెంచడానికి సహాయపడుతుందని, వివిధ రకాల ఆటల కార్య కలాపాలలో పాల్గొనడం ద్వారా వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చునని అన్నారు. పిల్లలు కొత్త స్నేహితులను ఏర్పరచుకోవడం, ఒకరి కొకరు సహాయం చేసుకోవడం నేర్చుకోవవచ్చున్నారు. ఈ రకంగా సమ్మర్ క్యాంప్‌లో పిల్లలు సహజసిద్ధంగా, ఆనందంగా నేర్చుకుంటా రన్నారు. సమ్మర్ క్యాంప్ అనేది పిల్లల వేసవి సెలవులను మరింత ఆనందకరంగా గుర్తుండిపోయే లా చేయడానికి ఒక అద్భుతమైన మార్గం అని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం కార్యదర్శి ఎన్ సోమయ్య కవయిత్రి రూపా రుక్మిణి దివ్య,అంకమ్మ తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి




**నాయి బ్రాహ్మణుల ప్రదర్శన**

**అంబేద్కర్ కు వినతి పత్రం**

**వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన.**

ఖమ్మం , మే 5 : తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే మూసివేయాలని , నాయి బ్రాహ్మణుల ను వృతి భివృద్ధి పరంగా రుణాలు , రాయితీలను అందజేయాలని , దెబ్బతింటున్నవృత్తులను కాపాడాలని కోరుతూ ఖమ్మం నగరంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి , ధర్నా చౌక్ లో నిరసన సభ తలపెట్టారు . అంతకుముందు పెవెలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ ల వ్యవస్థకు వ్యతిరేకంగా కటింగ్ చేస్తూ వినూత్న నిరసన ప్రకటించారు . అనంతరం ధర్నా చౌక్ లో జరిగిన నిరసన సభ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం అధ్యక్షులు ఎలమందల జగదీష్ నాయి మాట్లాడారు. వేలాది మంది నాయి బ్రాహ్మణులు శతాబ్దాల నుండి కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని , కార్పొరేట్ సెలూన్ల కారణంగా వారి జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి పై వారికే పేటెంట్ హక్కు కల్పించి , ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. అదేవిధంగా వృత్తిదారులకు రుణాలు , రాయితీలు కల్పించాలి , పదిలక్షల రూపాయల మేరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడి దారులు , కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెలూన్ లను మూసి వేసేవరకు పోరాటం ఆగదని తెలిపారు. ధర్నాకు సిపిఐ , టిఆర్ఎస్ , బిజెపి , ప్రజా పంథా మాస్ లైన్ వంటి పార్టీలతోపాటు వివిధ కుల ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని , మద్దతు ప్రకటించారు. బిజెపి నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వారి కులవృత్తిపై వారికే పేటెంట్ హక్కు ఉండే విధంగా తమ పార్టీ కృషి చేస్తుందని హామీని ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ మేడిన్ ఇండియా , మేకింగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చే పాలకులు నాయి బ్రాహ్మణుల కులవృత్తి దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతు , సహకారం ఉంటుందన్నారు. సిపిఐ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ సకల కుల వృత్తులను దెబ్బతీస్తుందని , కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఏ సమయములోనైనా సంఘీభావం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. చాకలి ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కొత్ కుండ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు మరి ఎలాంటి వృత్తి పన్నులు లేని కారణంగానే అగ్రవర్ణాలు సైతం నాయి బ్రాహ్మణ కులవృత్తిపై దృష్టి సారించి , కార్పొరేట్ స్థాయి సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి అంటే మనం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కులవృత్తుల ఫెడరేషన్లకు నిధులు ఇచ్చి ఆయన వృత్తులపై ఆధారపడ్డ నిరుపేద వర్గాలను ఆదుకోవాలని కోరారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా నాయి బ్రాహ్మణులు సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీలు , బూర్జువ సంఘాలు మన సమస్యలు పరిష్కరించవని గమనించాలన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో నేపథ్యంలో అన్ని రకాల కుల వృత్తులు దెబ్బ తిన్నాయని , మిగిలిన వృత్తుల పరిరక్షణకు కుల ప్రజా సంఘాలతో పాటు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబాబాద్ కు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ దిశా నిర్దేశం చేసే ఖమ్మం నుండి ఇలాంటి ఉద్యమం మొదలుకావటం అభినందనీయమని , దీనిని రాష్ట్రస్థాయిలో విస్తరింప చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత నాయి బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి కి పూలమాలలు వేసి , ప్రార్ధన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి నాయి బ్రాహ్మణుల డిమాండ్ల తో రూపొందించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు , ఆయా సంఘాల నాయకులు డాక్టర్ శీలం పాపారావు , సన్నే ఉదయ ప్రతాప్ , ఆవుల అశోక్ , సామాజికవేత్త కొత్తపల్లి రవి ( హైదరాబాద్ ) జిల్లా నాయకులు నగర నాయకులు మండల నాయకులు సంఘ సభ్యులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## మెటుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "డిగ్రీ" అడ్మిషన్‌లు ప్రారంభం

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే 05: ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ,విద్యార్థులు డిగ్రీ కోర్సులో చేరటానికి దోస్త్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని,ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య సోమవారం రోజున విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇంటర్మీడియెట్, వొకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులు బీ.ఏ మరియు బీ.కాం ( కంప్యూటర్స్) ప్రథమ సంవత్సరం కోర్సులలో "దోస్త్" ద్వారా అడ్మిషన్ చేసుకోవచ్చని,అందుకోసం రిజిస్ట్రేషన్ ను ఉచితంగా చేస్తామని అన్నారు. ఆధార్ కార్డు మరియు దానికి లింక్ చేసిన ఫోన్ నెంబర్ గల ఫోన్ ను తమ వెంట తెచ్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అదే విధంగా పదవ తరగతి మార్కుల జాబితా,ఇంటర్ హాల్ టికెట్,కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,ఒక ఫోటో,విద్యార్థి సంతకం చేసిన పేపర్ మొదలగు వాటిని తీసుకురావాలని ఆయన కోరారు. మెటుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని,వెంటనే కళాశాలలో అడ్మిషన్లు చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఇతర సమాచారం కోసం ప్రతీ రోజూ కళాశాలలో ఉదయం10 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటామని,అదే విధంగా 94401 42069,99511 18565; 91820 14088;94913 24066 ఫోన్ నెంబర్ లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.



## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తొర్రూరు, మే 5 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణ కేంద్రంలోని శారద హైస్కూల్ లో 2003–04బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పట్టణ కేంద్రంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులందరి ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ 22 సంవత్సరాల నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.చిన్ననాటి నాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు శారద హై స్కూల్ హెచ్ఎం టి.శారద లక్ష్మీనరసింహారావు, ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తి ఉద్యోగాలు,కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఫంక్షన్ హాల్ మొత్తం ఒక పండగ వాతావరణం నెలకొంది.ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సమాజంలోనూ మానవాళికి విముక్తి మార్గం మార్క్సిజమే

**వర్తమాన కాలానికి మార్క్సిజం**
**ఓ ఆధునిక సిద్ధాంతం**

**సిపిఎం జాతీయ నాయకులు బి వెంకట్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే5: ప్రస్తుత ఆధునిక సాంకేతిక సమాజంలోనూ మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గమని సిపిఎం జాతీయ నాయకులు బి వెంకట్ అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో శ్రామిక వర్గ సిద్ధాంతకర్త కమ్యూనిస్టు పితామహుడు కారులు మార్క్స్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మార్క్స్ చిత్రపటానికి బి వెంకట్ పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదట శ్రామిక వర్గ సిద్ధాంతాన్ని అందించి శ్రామిక వర్గం వర్గ పోరాటాల ద్వారా తమ విముక్తిని సాధించాలని చెప్పిన శ్రామిక వర్గ సిద్ధాంతకర్త మార్క్స్ అని ఆయన కొనియాడారు. సంపద సృష్టికర్తలు శ్రామికులేనని శ్రామికుల శ్రమ ద్వారానే పెట్టుబడిదారులకు లాభాలు వస్తాయని అది అదనపు శ్రమ ద్వారా మాత్రమే వస్తుందని కార్మికుల శ్రమ దోపిడీ గురించి వివరించి తన పెట్టుబడి గ్రంథం ద్వారా పెట్టుబడిదారుల దోపిడీ మరియు కార్మిక వర్గ విముక్తికి చేయాల్సిన పోరాటాల గురించి వివరించాడని అన్నారు.

కుహనా ఆర్థికవేత్తలు మార్క్సిజం ఆధునిక సాంకేతిక కాలానికి వర్తించదని ఇది పాతకాలంనాటి సిద్ధాంతం అని చెబుతున్నారని కానీ ఇది వాస్తవం కాదని ఆయన అన్నారు. అమెరికా లాంటి బడా పెట్టుబడిదారి దేశాలే తమ దేశంలో వచ్చిన ఆర్థిక సంక్షోభాలకు పరిష్కార మార్గాలను మార్క్స్ రాసిన క్యాపిటల్ గ్రంథం చదివి తెలుసుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రపంచ దేశంలోనే యువత పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం సోషలిజమేనని అభిప్రాయపడుతున్నట్లు తెలియజేశారు. అందుకని మార్క్సిజం వర్తమాన కాలానికి సంబంధించిన ఆధునిక సిద్ధాంతం అని పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించిన ఏకైక సిద్ధాంతం మార్క్స్ చెప్పిన సోషలిస్టు సిద్ధాంతమేనని అది నేటి ప్రపంచానికి రుజువు అవుతుందని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దోపిడీ రూపాన్ని మార్చిన నేటి సమాజంలో మార్క్సిజాన్ని వర్తమాన కాలానికి అన్వయించి కార్మిక వర్గం తమ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎప్పటికైనా శ్రామిక వర్గ విముక్తికి మార్గం మార్క్సిజమేనని ఇది ఆచరణకు నిలబడే సిద్ధాంతమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ వేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు రమేష్ నాయకులు డి వీరన్న సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ నాగకృష్ణ వీరభద్రం రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో విద్యారంగ అభ్యున్నతికి ఆమె ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు మన ఊరు మన బడి వంటి పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. దీనిద్వారా పేదలకు సైతం నాణ్యమైన విద్యను అందించేందుకు వీలవుతుందని అభిప్రాయపడ్డారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆమె జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సత్యక్క, బీఆర్ఎస్వీ నాయకులు నాగేందర్రావు, నిఖిల్, రాకేశ్, కాశీనాథ్, శరత్, శేఖర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, మే 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డ, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొల్లు నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందుండి పోరాడిన ఘనత ఎర్రోళ్లదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ గా ఎంతో మంది దళితులు, గిరిజనుల సమస్యలు తీర్చారని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు నాగారం ప్రశాంత్, నాగేందర్రావు కోదాటి, నిఖిల్ పటేల్, దేవాంశ్, ధీరజ్, లెనిన్, అంజి, శ్రవణ్, క్రాంతి, రవి, శ్రీకాంత్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

తొర్రూరు, మే 5 వాయిస్ టుడే : తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామంలో రాజకీయకక్షతో అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయని ఘటన పై విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. భారతీయ జనతా పార్టీ తోర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు మండల ఎంపీడీవో పూర్ణచందర్ కు పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంలో రాజకీయ కక్షల కారణంగా ఓ అర్హుడైన బీజేపీ నాయకుడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినా దానిని గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఆయన బిజెపి నాయకుడంటూ సర్వే చేసిన అధికారులను ఎమ్మెల్యే పీఎ తో ఫోన్ చేయించి తీవ్రంగా ఒత్తిడి చేసి, మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను తీయించారు.ఈ ఘటనపై బిజెపి కార్యకర్తలు మండిపడుతూ, అర్హత ఉన్న వ్యక్తికి రాజకీయ విద్వేషంతో ఇల్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,సామాజిక సంక్షేమ పథకాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అర్హులందరికీ సమానంగా పథకాలు వర్తించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ, ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని కోరారు.అర్హులైన వారికి కాకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గా ఉన్న వారి కుటుంబ సభ్యులకు మాత్రమే ఇచ్చుకోవడం సిగ్గు చేటు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, తొర్రూరు మున్సిపల్ అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ , మండలం ప్రధాన కార్యదర్శి కొండ యాకన్న గౌడ్, దేవరకొండ విష్ణువర్ధన్ చారి మంగళ పెల్లి యాకయ్య,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,మార్క సందీప్, గోనే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తాటి ముంజలతో ఎన్ని లాభలో..



ఖమ్మం ఆర్సి మే 5 ( వాయిస్ టుడే) తాటి ముంజ సీజనల్ ఫ్రూట్, ఇది శరీరంలో టాక్సిన్స్ వదిలించుకోవడానికి సహాయపడుతుంది, ఇది శరీరం యొక్క సహజ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. నంగు సహజ శీతలకరణి, ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది .తాటి ముంజెల వల్ల కలిగే ఆరోగ్య లాభాలు..లి

తాటి ముంజెలు ఎండధాటి నుంచి రక్షణ కల్పిస్తాయి..

100గ్రాముల ముంజెల్లో 43 కేలరీలు ఉంటాయి..

మూడు తాటి ముంజెలు తిన్నట్లయితే, ఒక కొబ్బరిబొండాన్ని తాగినంత ఫలితం ఉంటుంది.. లేత తాటిముంజెల్లో దాదాపు ఎనభై శాతానికి పైగా నీరే ఉంటుంది..

వీటిలో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి.. బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి తాటిముంజెలు చక్కని ఫలహారం..

ఆటలమ్మ వంటివి సోకినప్పుడు శరీరంపై ఏర్పడే పుండ్లపై తాటిముంజెల నీటిని పట్టిస్తే దురద తగ్గి, అవి త్వరలోనే మానిపోతాయి.. కొన్ని ప్రాంతాల్లో తాటిముంజెలతో శీతలపానీయాలను కూడా తయారు చేస్తారు. తమిళనాడులో తాటిముంజెల పానీయాన్ని 'ఎలనీర్ నుంగు' అంటారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, మే -05 ( వాయిస్ టుడే): విజ్ఞానం రైతులకు అందించేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జి ల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యాక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహార సంక్షోభం నుంచి బయటపడేందుకు మనం హరిత విప్లవం ప్రారంభించామని, నేడు మనం మనకు కావాల్సిన ఆహార ఉత్పత్తుల తయారీలో స్వావలంభన సాధించామని అన్నారు.

నేడు రైతులకు దిగుబడి పెరిగినా లాభసాటి కావడం లేదని, రసాయనాల వాడకం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. దేశంలో ఉన్న విజ్ఞానం రైతుల దగ్గరకు తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. మన నేల రకం, స్వభావం అనుగుణంగా ఎరువులు, రసాయనాల అవసరం మేరకు మాత్రమే వాడాలని కలెక్టర్ తెలిపారు. మనం పంట వేసే ముందు ఎరువులు, రసాయనాలు ఎంత వేయాలో తెలుసుకొని అంతే వేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని అన్నారు. రైతులు పంటల మార్పిడి విధానం అమలు చేయాలని అన్నారు.



చిన్న, సన్నకారు రైతులు కాకుండా 5 ఎకరాల, 10 ఎకరాలు ఉన్న రైతులు ముందుకు వచ్చి వారికున్న కొన్ని ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అన్నారు.

ఒక రైతుకు మరో రైతును చూసి మాత్రమే నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల పంట పొలాలు ఉంటే నేడు వరి, పత్తి,మొక్కజొన్న 3 పంటలు 90 శాతానికి పైగా భూముల్లో రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పప్పు దినుసులు, మిర్చి, కూరగాయలు, పండ్ల సాగు ఉండేదని అన్నారు.

మార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని అన్నారు. రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రత్యేకంగా మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. దళారులు లేకుండా రైతులు నేరుగా ప్రజలకు అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకసారి చర్చించుకొని మంచి ప్రయత్నం చేయాలని, ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మండలంలో నూతన సాగును ప్రోత్సహిస్తున్న రైతులను కలెక్టర్ సన్మానించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వైరా కేవీకే శాస్త్రవేత్తలు రవికుమార్, ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీడివో అశోక్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందడపు సుధాకర్, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘునాధపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రాఘురాం, డివిజన్ ఉద్యానవనాధికారి నగేష్, ప్రతిభ వేదవ్యాస్, శివ, వేంకటేష్, గ్రామ సెక్రెటరీ లాలయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో,వ్యక్తి మృతి

వాయిస్ టుడే, 5 మే వేములవాడ రూరల్, : వేములవాడ రూరల్ మండలం పాజులునగర్ గ్రామం కు చెందిన 60సంవత్సరల కన్నం ఎల్లయ్య వ్యవసాయం పనులు ఎండలో పనిచేయడం వల్ల అనారోగ్యం కారణము గా హాస్పిటల్ తీసుకొని పోయే క్రమంలో మృతి చెందినా డు ఇతడు పేద రైతు అని ఇతన్ని ప్రభుత్వంఆదుకోవాలని ప్రజలు కోరుచున్నారు

## ఎంపీడీవో దివ్యదర్శనరావు
## పారిశుద్ధ్య కార్మికునికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే-05వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న, నిరుపేద కుటుంబానికి చెందిన కల్లేపల్లి శంకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఎంపీడీవో దివ్యదర్శన్ రావు శంకర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అంత్యక్రియల కోసం అందజేసే పదివేల రూపాయలను మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## పార్కు బాగానే ఉంది కానీ - చెట్లు బాగా లేవు

### కోనో కార్పస్ చెట్లతో భయపడుతున్న పిల్లలు

### అధికారులు వెంటనే ప్రాణాంతక చెట్లను తొలగించాలి

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్దె చెరువు పక్కన గల పల్లె ప్రకృతి వనంలోని ప్రాణాంతక కోనో కార్పస్ చెట్ల గాలి పీల్చుకోవడం వలన శ్వాస కోసం వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పార్కులోకి వచ్చే పిల్లలు భయపడిపోతున్నారు. సోమవారం రోజున కామారెడ్డి జిల్లా హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన పలువురు బంధువుల ఇళ్లల్లోకి వచ్చి పార్కును చూసేందుకు ఆడుకునేందుకు వచ్చారు. కానీ అందులో ప్రాణాంతక కొనో కార్పస్ చెట్లు ఉండడంతో ఆడుకోకుండానే వేను తిరిగారు. పార్కుకు వచ్చిన.. ఇనుగుర్తి రాహుల్, నగురపు



అక్షయ్ కుమార్, సామాన్య. ఆరాధ్య, బర్కుటం అమూల్య ఆడుకోవడానికి వచ్చి కొనో కార్పస్ చెట్లను చూసి వెనుదిరిగి పోయారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్కులో ఉన్న చెట్లను తొలగించాలని పార్కుకు వచ్చిన పలువురు వాపోతున్నారు. పార్కులకు వచ్చి ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చెట్లను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని చిన్నపిల్లలతో పాటు పార్కులో వాకింగ్ చేస్తున్న పలువురు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.




## ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. పదో తరగతి పరీక్షల ఫలితాలు ఇటీవల విడుదల కాగా, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి ప్రణవి 564, స్వేచ్ఛ 538, పి కిరణ్ తేజ 537, పి.మధుశాలిని 533, సంపత్ కుమార్ 533, శ్రీవాణి 525, జి.రుచిత 524 మార్కులు సాధించగా, వారిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మురళీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి తొరగ అందించాలని, విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, ఈ ఈ ఆర్%డ%బి రమణయ్య, వేములవాడ మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికటించిన వాట్సప్ వైద్యం.. గర్భంలోనే కవలల మృతి

### ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలి నిర్వాకం..




ఇబ్రహీంపట్నం: పెళ్లైన ఏడేళ్ల తర్వాత సంతానం కలగబోతోందని ఆనందపడ్డ ఆ తల్లిదండ్రులకు 'వాట్సప్ వైద్యం' గర్భశోకాన్ని మిగిల్చింది. ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి వైద్యం చేయాలని నర్సుకు మరెక్కడో ఉన్న వైద్యురాలు వాట్సప్ ద్వారా సూచించడంతో వైద్యం వికటించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ఈ దారుణం చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు గ్రామానికి చెందిన బుట్టి గణేశ్, కీర్తిలకు ఏడేళ్ల కిందట వివాహం జరిగింది. ఈ దంపతులకు సంతానం కలగక పోవడంతో ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రిలో డాక్టర్ అనూషారెడ్డి దగ్గర వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న కీర్తికి ఆదివారం రాత్రి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఇదే ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో వైద్యురాలు అందుబాటులో లేరు. డాక్టర్ వాట్సప్‌లో చేసిన సూచనల మేరకు నర్సు.. గర్భిణి కీర్తికి ఇంజక్షన్లు ఇచ్చి చికిత్స చేశారు. వైద్యం వికటించి గర్భంలో ఉన్న ఇద్దరు మగ శిశువులు మృతి చెందారు. అనంతరం చికిత్సకు రూ.30 వేలు చెల్లించాలని ఆసుపత్రి యాజమాన్యం బాధితులను డిమాండ్ చేసింది. 'మీ నిర్లక్ష్యం వల్లే కవల శిశువులు మృతి చెందారు.. పైగా మమ్మల్నే డబ్బులు చెల్లించమంటున్నారు..' అంటూ బాధితుల కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఇప్పటికే సంతానం కోసం రూ.15 లక్షల వరకు ఖర్చు చేశామని.. కవల పిల్లలు పుడుతున్నారని తెలిసి సంతోషంగా ఉన్న సమయంలో ఇలా వైద్యురాలి నిర్లక్ష్యంతో దారుణం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆసుపత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు వచ్చి వివరాలు తెలుసుకుని ఆసుపత్రిని సీజ్ చేశారు. కీర్తి భర్త గణేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసుపత్రిపై కేసు నమోదు చేసినట్లు సీఐ జగదీశ్ చెప్పారు.




## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే,5: కేంద్రంలో ఉన్న బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తుందని ఇది యావత్ కార్మిక వర్గానికి చాలా నష్టదాయకమని ఆయన వివరించారు. కార్మికులకు ఉరితాడుగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణంలో జరిగిన అన్ని రంగాల కార్మికుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ, స్వాతంత్రం కంటే పూర్వమే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తీసివేసి బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా వారికి కొమ్ము కాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, ఇది కార్మికులకు చాలా నష్టదాయకమని అలాగే 8 గంటల పని దినాలు తీసేసి 12 గంటలు పని దినాలు అమలు చేయాలని చెప్పి ప్రయత్నం చేస్తుందని సంఘం పెట్టుకొని సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తుందని దీనివల్ల మరింత శ్రమదోపిడి పెరిగి కార్పొరేట్ సంస్థలకు మరిన్ని లాభాలు తెచ్చిపెట్టే చర్య ఇదని ఆయన విమర్శించారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా తను అణువులైన అదా అని అంబానీలకు కట్టబెట్టాలని చూస్తుందని భారత దేశ నవరత్నాలాంటి కంపెనీలను అమ్మ చేయాలని చెప్పి చూస్తుందని, ఈ దేశ సంపదను సార్వభౌమత్వాన్ని, నాశనం చేయడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వం చూస్తుందని ఆయన విమర్శించారు. ఈ విధానాలను విటనాడి లేబర్ కోడలు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో యావత్ కార్మికులోకం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ సదస్సులో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, వివిధ రంగాల నాయకుడలు అంబాల దుర్గమ్మ పర్వీన్ గంగ సుగుణ భవాని కోటేశ్వరరావు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే5: బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, ఇతరులు వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ వచ్చే నెల 9 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కొత్తగూడెం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈనెల 5 నుండి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తామన్నారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గానీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసు రాజీ పరుచుకుంటామని తెలిపితే న్యాయ సేవా అధికార సంస్థ వారు అందుకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొంటారన్నారు. వారి కేసు ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో గానీ వారి న్యాయవాదుల సమక్షంలో గానీ లేదా మధ్యవర్తిత్వం నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. పై ప్రత్యేక లోక్ అదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించాటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాలలో చెక్ అమౌంట్ చెల్లించేలా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారన్నారు. కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ లన్ని పైన సూచించిన తేదీలలో సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.

